క్లుప్తంగా

గ్రామాల్లో నీటి నమూనా పరీక్షలు



కామారెడ్డి రూరల్ : ప్రజలు స్వచ్ఛమైన నీటిని తాగడానికి అనువుగా గ్రామాల్లో నీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నామని భూగర్భ జిల్లా శాఖ సహాయ సంచాలకుడు సతీశ్ యాదవ్ అన్నారు. గురువారం అందులో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాత రాజంపేట, అడ్లూరు, గర్గుల్, రామారెడ్డి గ్రామాల్లో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కింద సంచార నీటి నాణ్యత ఉన్న పరీక్షలు నిర్వహించమన్నారు.

ఉపాధి నిధులు కేంద్రానివే..



బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలో గురువారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, సిద్దిరాములు అన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజులు రూ. 300 కూలి, కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ఈజీఎస్ పథకం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలు గ్రామ అభివృద్ధికి లక్షల నిధులిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ పంతులు, జాదవ్ పండరి, ప్రకాష్, గోపాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి బీసీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎస్. నర్సింలు, కమటాల శ్రీనివాస్‌రెడ్డి, పర్వారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, గోపన్‌పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, మన్నె చిన్నసాయిలు, మమ్మాయికా శీరాం, సింగరి సంతోష్, తుంబర్ల జీవన్, దుర్కి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీ ఇవ్వాలి..



ఎల్లారెడ్డి : కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలో సుభాష్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రామారెడ్డి జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు. కాంగ్రెస్ నాయకులు సుభాష్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇటీవలే గొంతు ఆపరేషన్ చేసుకోవడంతో అతడిని పరామర్శించారు.

జొన్న కొనుగోళ్లకు తేదీల ప్రకటన

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సొసైటీ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ కార్యదర్శి శ్రావణ్ తెలిపారు. గ్రామాల వారిగా జొన్నల విక్రయాలని తేదీలు కేటాయించారు. 2వ తేదీ నుంచి 4 వరకు బిచ్కుంద, దౌల్తాపూర్, రాజుల్లా, మల్కాపూర్ శివారు, గోపన్‌పల్లి అలాగే 6వ తేదీ నుంచి 8 వరకు ఫత్లాపూర్, కందర్‌పల్లి, హజ్గుల్, మెక్కా, గుండెకల్లూర్ గ్రామాల రైతులు, 9 నుంచి 12 వరకు పెద్ద తక్కడ్‌పల్లి గ్రామాల రైతులు తమకు కేటాయించిన తేదీల్లో జొన్న కొనుగోలు కేంద్రానికి జొన్నలు తీసుకురావాలని కోరారు.

వృద్ధులకు అన్నదానం



కామారెడ్డి అర్బన్ : ప్రముఖ ఇంద్రజాలికుడు సంతోష్ –భవానీ పెళ్లిరోజు సందర్భంగా గురువారం కామారెడ్డి పట్టణం సిరిసిల్లరోడ్డులోని వృద్ధుల ఆశ్రమంలో 35 మందికి అన్నదానం చేశారు. పెళ్లిరోజున వృథా ఖర్చు కంటే పేదలకు అన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి నిచ్చిందని సంతోష్ అన్నారు.

ఇదేనా చెత్తశుద్ధి

- రోడ్లపై ఇష్టారాజ్యంగా చెత్తాచెదారం
- పరిసర ప్రాంతాలకు విస్తరిస్తున్న దుర్వాసన
- వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించాలని కోరుతున్న ప్రజలు



ఎల్లారెడ్డి పట్టణ శివారులో రోడ్డు పక్కనే డంపింగ్ చేసిన చెత్తాచెదారం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి పట్టణంలో ఇంటింటా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాలకు తరలించకుండా వాటిని రోడ్డు పక్కనే వేయడంతో దుర్గంధం వస్తోందని పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన చెత్త వేయకుండా డంపింగ్ యార్డు ప్రాంతాలకు తరలించి ఇబ్బందులు కలగకుండా చూడాలని పరిసర ప్రాంతాల వారు కోరుతున్నారు.

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో..

ఎల్లారెడ్డి మున్సిపాలిటి పరిధిలోని ఎల్లారెడ్డి పట్టణం లింగారెడ్డిపేట, బీడీ కాలనీ, ఒడ్డెర కాలనీ తదితర ప్రాంతాల నుంచి ప్రతిరోజు ఇంటింటా సేకరించిన చెత్తను ఆటోల సిబ్బంది మోడల్ స్కూల్ పరిసర ప్రాంతాల పరిధిలోని సోమార్‌పేట్ గ్రామానికి వెళ్లే దారి పక్కనే పోయడంతో దుర్గంధం వస్తోందని పరిసర ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తకు సంబంధించి డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తయిన అది ప్రారంభానికి నోచుకోక పోవడంతో చెత్తను రోడ్డుపక్కనే పారేసి వెళ్తున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

కుక్కలతో సమస్య..

చెత్తను రోడ్డు పక్కన పారేయడంతో వాటిలో వచ్చిన మాంసం ముక్కలు, వ్యర్థాల కోసం పరిసర ప్రాంతాల్లో కుక్కలు అక్కడే ఉంటూ మాసం ముక్కలను తింటు దారిన వచ్చే పోయే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. కుక్కల బెడద ఒక సమస్య అయితే, చెత్త నుంచి వచ్చే దుర్గంధభరిత వాసనతో పాటు గుర్తు తెలియని వ్యక్తులు ప్లాస్టిక్ కవర్లకు నిప్పుపెట్టడంతో వాటి ద్వారా వచ్చే పొగ వాసన శ్వాస పీల్చేందుకు ఇబ్బందిగా మారుతున్నదని పరిసర ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సేకరించిన చెత్తను రోడ్డు పక్కన పారవేయకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు తగిన చర్యలను తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ఎల్లారెడ్డి పట్టణ శివారులో రోడ్డు పక్కన చెత్తను వేయకుండా తగిన చర్యలను తీసుకుంటాం. డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తయినప్పటికీ ఇంకా ప్రారంభించలేదు. రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించి డంపింగ్ యార్డు ప్రాంగణానికి తరలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

– శ్రీహరి రాజు, మున్సిపల్ కమిషనర్, ఎల్లారెడ్డి

గెలిచేది కాంగ్రెస్ కూటమే..



ఇబ్రాహీంపేట్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



లింగారెడ్డిపేటలో..

బాన్సువాడ రూరల్: కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని కిసాన్‌ఖేత్ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉద్దర హన్మాండ్లు అన్నారు. గురువారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇబ్రాహింపేట్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. మండలంలోని సంగోజీపేట్ గ్రామంలోనూ మాజీ సర్పంచ్ ఈడ్గి శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి ఎన్నికల ప్రచారం చేశారు. ఈవీఎంలో 3 నెంబర్‌పై ఉండే హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు ఎర్రాపహాడ్, బ్రహ్మజివాడి, చందాపూర్, సంగోజీవాడి, సంతాయిపేట్, ఎండ్రియాల్, కృష్ణాజీవాడి, కరడ్‌పల్లి, చిట్యాల, సోమారం తదితర గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ఎంపీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అఖిల్‌రావు, ఎంపీపీ రవి, ఎంపీటీసీ జలంధర్‌రెడ్డి తదితరులున్నారు.

లింగారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామంలో మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్‌లు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌కుమార్ షెట్కార్‌కు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వినోద్‌గౌడ్, చెన్న లక్ష్మణ్, షేకావత్, గోపి తదితరులున్నారు.

నిలిచిపోయిన స్టేడియం పనులు



పిల్లర్లకే పరిమితమైన మినీ స్టేడియం పనులు

- వెనక్కి వెళ్లిపోయిన నిధులు
- ఐదేళ్ల నుంచి నత్తనడకన నిర్మాణ పనులు

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రానికి మంజూరైన మినీ స్టేడియం నిర్మాణ పనులు ఐదేళ్ల క్రితం నిలిచిపోయాయి. 2012–13 ఆర్థిక సంవత్సరంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం బిచ్కుందకు మినీ స్టేడియం మంజూరు చేసింది. ఐదు ఎకరాల స్థలం సేకరించండి..నిర్మాణానికి రూ.5 కోట్లు నిధులు కేటాయిస్తామని ప్రకటించింది. ప్రజాప్రతినిధులు, అధికారులు అంతగా పట్టించుకోకపోవడంతో నేటికి స్టేడియం పూర్తి కాలేదు.

ఏడు సంవత్సరాల క్రితం స్టేడియం నిర్మాణానికి మల్కాపూర్ శివారు కస్తుర్బా పాఠశాల పక్కన రెండు ఎకరాల స్థలం కేటాయించారు. స్టేడియం పూర్తయితే విద్యార్థులు, యువకులకు క్రీడల కోసం, వృద్ధులకు వ్యాయామం, వాకింగ్ కోసం ఎంతో సౌకర్యంగా ఉంటుందని అప్పట్లో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ అథారిటీ శాఖ ద్వారా నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయి. తెలంగాణ స్టేట్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ పనులను పర్యవేక్షిస్తోంది. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి రూ.70 లక్షల పనులు పూర్తి చేయగా అధికారులు రూ.35 లక్షల బిల్లులు చెల్లించారు. పూర్తి బిల్లులు ఇస్తేనే పనులు చేస్తానని ఐదు సంవత్సరాల నుంచి కాంట్రాక్టర్ పనులు చేయకుండా నిలిపివేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. దాని గురించి పట్టించుకునే నాథుడులేడు.

బడ్జెట్ లేదంటున్న అధికారులు..

తెలంగాణ స్టేట్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ పనుల పర్యవేక్షణ అధికారులు కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించాలని స్పోర్ట్స్ అథారిటీ అధికారులను అప్పట్లో కోరారు. బిల్లు చెల్లింపు కోసం బడ్జెట్ లేదని స్పోర్ట్స్ అథారిటీ శాఖ అధికారులు వివరించడంతో అర్ధంతరంగా పనులు ఆగిపోయాయి. సకాలంలో పనులు పూర్తి చేయకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయాయి.

ఎమ్మెల్యేపైనే ఆశలు..

ప్రభుత్వం కొత్త బడ్జెట్‌లో మినీ స్టేడియం కోసం నిధులు కేటాయిస్తే కొత్త టెండరు వేసి ప్రొసీడింగ్ తీసుకొని పనులు ప్రారంభిస్తారు. నిధులు కేటాయిస్తేనే పనులు ప్రారంభమవుతాయని అధికారులు అంటున్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుపైనే ఆశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పదేళ్ల నుంచి మినీ స్టేడియం పనులు పూర్తి కాలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్లి స్టేడియం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కూలీలు అప్రమత్తంగా ఉండాలి



కామారెడ్డి రూరల్ : వేసవిలో కూలీలు వడదెబ్బ బారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో నాగవర్ధన్ ఆదేశించారు. గురువారం కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. పనులు చేసే చోట కూలీలకు ఓఆర్ఎస్ బిల్లలు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా ఉపాధిహామీ కూలీలకు పనిచేసే చోట తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందును ప్రజలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇండ్ల నుండి బయటకు రావద్దని గ్రామాల్లో టాంటాం ద్వారా చెప్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో మలహరి, ఏపీవో నరేందర్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదు





రామారెడ్డిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్, మాట్లాడుతున్న పోచారం భాస్కర్‌రెడ్డి

రామారెడ్డి : కాంగ్రెస్ గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. గురువారం రామారెడ్డిలోని ఉపాధి హామీ కూలీలతో సురేందర్ మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఇసన్నపల్లి మాజీ సర్పంచ్ లింగపురం శంకర్, నర్సారెడ్డి, పాల మల్లేష్, అబీబ్, లాగాల మహిపాల్ ఉన్నారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి, మంగ్లూర్, వెల్గనూర్ గ్రామాల్లో గురువారం ఇంటింటా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గారెడ్డి, గైని. విఠల్, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

4న బీర్కూర్‌లో రోడ్ షో

బాన్సువాడ : ఈనెల 4న బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ రోడ్‌షోను సక్సెస్ చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం బీర్కూర్‌లో మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు, ఈ రోడ్ షోకు బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి గాలి అనీల్‌కుమార్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం హాజరవుతున్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ నాయకులు రఘు, అవారి గంగారం, యాట విరేశం, సందీప్, దామరంచ విఠల్, కాశీరం తదితరులు ఉన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని చందాపూర్, దేవాయిపల్లి, దేమికలాన్, కన్‌కల్, కరడ్‌పల్లి, సంతాయిపేట్, చిట్యాల తదితర గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి గాలిఅనీకుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు సాయిరెడ్డి, నర్సిములు, కపిల్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి తదితరులున్నారు.

మోదీ పాలనకే ప్రజల మద్దతు





అన్నారంలో బీజేపీలో చేరుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, వెల్లుట్ల పేటలో బీజేపీ ప్రచారం

పిట్లం(జుక్కల్) : మోదీ పాలనకే ప్రజలు మద్దతు తెలుపుతున్నారని, జహీరాబాద్‌లో బీబీ పాటిల్ ఎంపీగా విజయం సాధించడం ఖాయమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామానికి చెందిన ఇతర పార్టీలకు చెందిన పలువురు గురువారం బీజేపీ పార్టీ నాయకులు జగదీశ్, హన్మంత్‌రావ్, మాజీ సర్పంచ్ కాశీరాం ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.

పిట్లం(జుక్కల్) : మండలంలోని పోతురెడ్డిపల్లి తండాలో బీజేపీ పార్టీ నాయకులు గురువారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీజేపీ పార్టీ నాయకులు అశోక్‌రాజ్, పార్టీ మండల అధ్యక్షుడు అభినయ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్ల శివ తదితరులున్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : దేశ అభివృద్ధి నరేంద్ర మోదీతోనే సాధ్యమని బీజేపీ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు నాయకులు గడపగడపకూ తిరుగతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తనజీ అశోక్,కృష్ణ పంతులు,నవీన్ గౌడ్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డి రూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేటలో బీజేపీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నక్క గంగాధర్, నరేష్ తదితరులున్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా మోదీకే ఉందని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, బీబీ పాటిల్ అనుచరుడు రామకృష్ణగుప్త అన్నారు. గురువారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘంలో మాట్లాడారు. నాయకులు దత్తురాం, కొడ శ్రీనివాస్, పందు, కిషోర్, రమేశ్ తదితరులున్నారు.

జహీరాబాద్‌లో జెండా ఎగరేస్తాం..



కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ ఉపసర్పంచ్



దోమకొండలోని చాముండేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

లింగంపేట(ఎల్లారెడ్డి) : జహీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పేర్కొన్నారు. లింగంపేట మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ముంబోజీపేట ముదిరాజ్, అయిలాపూర్‌కు చెందిన మున్నూరుకాపు సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, బైరయ్య, వెంకట్‌గౌడ్, మాకం రాములు తదితరులున్నారు.

బాన్సువాడ : జహీరాబాద్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం బాన్సువాడ మాజీ ఉప సర్పంచ్ కమురొద్దీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణ కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు. నాయకులు మోరిల్ శ్రీనివాస్ రావు, కొత్తకొండ భాస్కర్ తదితరులున్నారు.

రాజంపేట : జహీరాబాద్ పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ గెలచుకోవడం ఖాయమని రాజంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాదవరెడ్డి అన్నారు. గు రువారం రాజంపేట మండల కేంద్రంలోని గంగపుత్ర భవనంలో కార్యకర్తలతో మాట్లాడారు. సురేశ్‌షెట్కార్‌ను ఎంపీగా గెలిపించాలన్నారు. సీనియర్ నాయకులు వీరన్న పటేల్, గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, ఉపాధ్యక్షుడు మ్యాకల నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

కామారెడ్డి రూరల్ : మండలంలోని ఇస్రోజీవాడి, అడ్లూర్, చిన్నమల్లారెడ్డి, సరంపల్లి, టేక్రియాల్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నిమ్మ మోహన్ రెడ్డి, అంజయ్య తదితరులున్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : ప్రజలు బీజేపీని నమ్మడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి సంతోష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో ప్రచారం చేశారు. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి రఫీక్, రాష్ట్ర నాయకుడు ఫతియోద్దీన్, జొన్నల రాజు తదితరులున్నారు.

దోమకొండ : మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ అభ్యర్థి సురేశ్‌సెట్కార్ గెలుపొందాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక చాముండేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజను నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి తదితరులున్నారు.

కామారెడ్డి టౌన్ : జహీరాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, 31వ వార్డు కౌన్సిలర్ పాక జ్ఞానేశ్వరి వార్డులో ప్రచారం చేపట్టారు. నాయకులు రవి ప్రసాద్, ఇర్ఫాన్ హుస్సేన్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేష్, శివప్రసాద్ తదితరులున్నారు.

నిజాంసాగర్(జుక్కల్) :మహమ్మద్ నగర్ మండలంలోని 11 జీపీల్లో శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌కు మద్దతుగా ప్రచారం చేయనున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



రాజంపేట : మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నరేందర్ గౌడ్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బీరయ్య, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.